


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
సబ్ ఎడిటర్లు కావలెను.
ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.
ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 3, ఏప్రిల్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-



## మూసీ పరిసరాల్లో నిర్మాణాలపై కీలక ఉత్తర్వులు !

అక్షర విజేత, హైదరాబాద్:
మూసీ పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మూసీ నదికి 50 మీటర్ల వరకు బఫర్ జోన్‌లో నిర్మాణాలను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మూసీ నుండి 50 నుండి 100 మీటర్ల వరకు కొత్త అనుమతులను నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.మాస్టర్ ప్లాన్ ఖరారయ్యే వరకు కొత్త అనుమతులు జారీ చేయరాదని ఉత్తర్వులో పేర్కొంది. మూసీ నది పరిసరాల్లో నిర్మాణాలను నియంత్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం నలుగురు సీనియర్ అధికారులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. డీటీసీపీ, జీహెచ్?ఎంసీ చీఫ్? ప్లానర్?, హెచ్?ఎండీఏ ప్లానింగ్? డైరెక్టర్?తో కమిటీని ఏర్పాటు చేసింది.కమిటీ అనుమతి ఇచ్చే వరకు కొత్త అనుమతులు ఇవ్వబోమని ప్రభుత్వం తెలిపింది. మూసీ నుండి 100 మీటర్ల వరకు ప్రభుత్వ పనులు చేపట్టాలన్నా ముందస్తు అనుమతి తప్పనిసరి అని పేర్కొంది.

# బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

- ఆమోదించకపోతే 10లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం
- రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి
- కేంద్రానికి రేవంత్ రెడ్డి మాస్ వార్నింగ్

అక్షర విజేత, న్యూ ఢిల్లీ

బీసీ రిజర్వేషన్ల కోసమే ఢిల్లీకి వచ్చామని, తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు కేంద్రంలోని మోదీ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ బిల్లును ఆమోదించకపోతే 10 లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో ధర్మయుద్ధం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఇక ఈ విషయంపై ఇక ఢిల్లీకి రాబోమని అన్నారు. గల్లీలోనే పోరాటం చేస్తామని అన్నారు.

విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ.ఆమోదించిన.బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదించి..



రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు బీసీ సంఘాలు ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నేటి ఉదయం బీసీల పోరు గర్జన ప్రారంభమైంది..

-మిగతా2లో

# శ్రామిక మహిళలు-కుటుంబ శ్రమ

అక్షర విజేత, హైదరాబాద్:

హైదరాబాద్ వంటి పట్టణాల్లో రైళ్లు, బస్సులు, మెట్రోలు, ఆటోలు ఇలా ఎక్కడ చూసినా ఒకచేతికి హ్యాండ్ బ్యాగ్, మరొక చేతిలో లంచ్ బ్యాగ్‌తో ఉరుకులు పరుగులతో వెళ్లే మహిళలు రోజూ మనకు కనిపిస్తారు. మున్సిపల్ కార్మిక మహిళల వంటి వాళ్లు పొద్దున్నే సూర్యుడు ఉదయించకముందే సద్ది కట్టుకుని ఇంటి నుండి బయట పడతారు. ఇక ఆస్పత్రులు, స్కూళ్లు, షాపింగ్ మాళ్లు మొదలైనచోట్ల పనిచేసేవాళ్లు ఎనిమిది గంటల కల్లా పని ప్రదేశానికి చేరుకోవాలి. ఐటీలో పనిచేసే వారికి పేరుకి పని గంటలు ఉన్నా అది నామ మాత్రమే. వీళ్లంతా ఏ సమయంలో ఉద్యోగానికి వెళ్లినా ఇంటి పని మొత్తం ముగించుకుని బయటకు వెళ్లాలి. మళ్లీ వచ్చాక కూడా వారే మిగిలిన పనులు చేయాలి. అలాగే రాత్రికి షిఫ్ట్ చేసే వాళ్ల పరిస్థితి మరింత దుర్భరం.

-మిగతా2లో



# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించిన ప్రభుత్వం



# ప్రజలలో మనోధైర్యం నింపేలా వరంగల్ సభ

- పార్టీ శ్రేణులకు కెసిఆర్ దిశ నిర్దేశం ..
- ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ నేతలతో సమావేశం
- 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు

అక్షర విజేత, హైదరాబాద్:

తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చేలా బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ ఉండాలని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో ఉమ్మడి మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్



# రేపటి వరకు చెట్లు నరకడం ఆపండి



## హైకోర్టు ఆదేశం

అక్షర విజేత, హైదరాబాద్:

కంచ గచ్చిబౌలి భూముల్లో రేపటి వరకు పనులు ఆపాలని ఆదేశించింది హైకోర్టు. నగరంలోని కంచ గచ్చిబౌలి భూములపై వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై తెలంగాణ హైకోర్టులో వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 3వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూములలో చెట్లు నరకడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరింది..

-మిగతా2లో

# షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్.. భారత నౌకాదళం స్వాధీనం

వివరాలు 2లో..



# హత్య కేసునులో 8 మందికి కి రిమాండ్...!

-పరారిలో గుండేటి కార్తీక్
-2 బైకులు 5సెల్ ఫోన్లు
ఒక ఆటోను స్వాధీనం చేసుకున్న పోలీసులు..

వివరాలు 2లో..



# అర్హులైన ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందిస్తాం

అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వివరాలు 2లో..



# బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించకపోతే ధర్మ యుద్ధమే

ఈ గర్జనలో పాల్గొన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో కులగణన చేపట్టొద్దంటూ తనపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి ఉన్నా ఆ పని చేశామని అన్నారు. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా లెక్క తేలాలన్నారు. అదేవిధంగా రిజర్వేషన్ల అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టి తీసుకొచ్చామని అన్నారు. జనాభా తెలియకపోతే రిజర్వేషన్లు ఇచ్చేందుకు లేదని కోర్టులే చెప్పాయని తెలిపారు. దీంతో జనగణనతో పాటు కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని అన్నారు. దానికి అనుగుణంగా సర్వే చేసి బిసిల లెక్కలు తేల్చామన్నారు..

ఈ లెక్కల ప్రకారం బిసి వాటాకు అనుగుణంగా నిధులు, నియామకాలు, చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. బలహీనవర్గాల లెక్క తేల్చాలని మొరార్జీ దేశయ్ మండలి కమిషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. 52 శాతం బలహీనవర్గాలకు 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని మండలి కమిషన్ ఆనాడే చెప్పిందన్నారు. అయితే, బీజేపీ కుట్ర చేసి మండలి కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ యాత్ర చేపట్టిందని గుర్తు చేశారు. బీసీల



గొంత వినిపించేందుకే ఢిల్లీ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. అసైన్డ్ చట్ట ద్వారా భూస్వాముల స్థలాలను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు. బీసీలను బలపరిచే ఆలోచనకు బీజేపీ పూర్తి వ్యతిరేకమని అన్నారు. బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021లో జనాభా లెక్కలను వాయిదా వేశారని ఆరోపించారు. దేశంలోనే తొలిసారి తెలంగాణలో బలహీనవర్గాల లెక్క 56.36 శాతంగా తేల్చామని అన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కులగణన చేయలేదని సెటైర్లు వేశారు. రిజర్వేషన్లు పెంచడం కేంద్ర పరిధిలోని అంశమని.. ఆ విషయంపై బీజేపీ నేతలు స్పందించడం లేదని అన్నారు. అందుకే తాము ఢిల్లీలో ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. తమకు రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుతిస్తే.. 10 లక్షల మందితో సభ పెట్టి మోడీని సన్మానిస్తామని కామెంట్ చేశారు. దేశంలో రిజర్వేషన్లు పెంచుతారో లేదో ప్రధాని ఇష్టమని.. కానీ, తెలంగాణ రిజర్వేషన్లు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిని సఖ్యతలో కోరుతున్నామని, ఈ బిల్లును ఆమోదించకుంటే బిసిలతో కలసి ఎర్రకోటపై తమ జెండాఎగురవేస్తామని అన్నారు.. ఇప్పుడు రిజర్వేషన్ ల కోసం ఢిల్లీలో పోరు చేస్తున్నామని, ఇక భవిష్యత్ లో గల్లీ పోరుకు సిద్ధమవుతామని రేవంత్ తేల్చి చెప్పారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ ధర్నాలో 12 బీసీ సంఘాలకు చెందిన సుమారు1500 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అలాగే బీసీల పోరు గర్జనకు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హాజరయ్యారు.. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ సహా బీసీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్కు చెందిన బీసీ నేతలు కూడా ధర్నాలో పాలు పంచుకున్నారు. ఇక సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, డీఎంకే ఎంపీ కనిమొళి, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఎన్ సి పి శరద్ పవార్ గ్రూప్ ఎంపి సుప్రియా సూలే తో పాలు 29 రాష్ట్రాల ఓబీసీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని బిసిలకు సంఘీభావం ప్రకటించారు.

# రేపటి వరకు చెట్లు నరకడం ఆపండి

కంచ గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వట ఫౌండేషన్, హెచ్సీయూ విద్యార్థులు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిపై ఉన్నత న్యాయస్థానంలో వాదనలు కొనసాగాయి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్సీయూ) తరఫున ఎల్. రవిశంకర్ వాదనలు వినిపించారు.

“గత ఏడాది జూన్లో రాష్ట్ర ప్రభుత్వం జీవో 54 తీసుకొచ్చింది. ఈ జీవో ప్రకారం 400 ఎకరాల ప్రభుత్వ భూమిని టీబీఐఐసీ కి ఇస్తున్నట్టు పేర్కొన్నారు. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయినా సుప్రీంకోర్టు తీర్పులకు లోబడే ప్రభుత్వాలు పని చేయాల్సి ఉంటుంది. కంచ గచ్చిబౌలి భూముల వద్ద భారీ వాహనాలను ఉపయోగించి చెట్లను కొట్టేసి, భూమిని చదును చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అటవీ ప్రాంతాన్ని కొట్టివేయాలంటే నిపుణుల కమిటీని వేయాలి. వన్య ప్రాణులు ఉన్న చోట భూములు చదును చేయాలంటే నిపుణుల కమిటీ పర్యటించాలి. నెల రోజుల పాటు అధ్యయనం చేయాలి. అక్కడ మూడు లేన్లు ఉన్నాయి. రాక్స్ ఉన్నాయి. ఎన్నో రకాల అరుదైన జంతువులున్నాయి. వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉంది. అయితే, ఇక్కడ సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ భూముల దగ్గర ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి” అని కోర్టుకు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి తన వాదనలు వినిపిస్తూ, 2004లో ఈ భూమిని ఐఎంజీ ఆకాడమీకి అప్పగించారు. ఒప్పందం ప్రకారం ఐఎంజీ ఈ భూములను వినియోగించలేదు. దీంతో అప్పటి ప్రభుత్వం కేటాయింపును రద్దు చేసింది. ఆ భూముల్లో అటవీ భూమి అని ఎక్కడా లేదు. దీనికి ఆనుకొని ఉన్న హెచ్సీయూ భూముల్లో భారీ భవనాలు నిర్మించారు. నాలుగు హెలీప్యాడ్లున్నాయి. హైదరాబాద్లోని చాలా ప్రాంతాల్లో పాములు, నెమళ్లు, చెట్లు ఉన్నాయి. పిటిషనర్ల వాదనల ప్రకారం ఆయా ప్రాంతాలను కూడా అటవీ భూములుగా ప్రకటించాల్సి ఉంటుంది. ఈ లెక్కన హైదరాబాద్ మహానగరంలో ఎక్కడా నిర్మాణాలు చేపట్టకూడదు” అని ఏజీ వాదనలు వినిపించారు.ఇప్పటివరకు ఈ భూమి అటవీ భూమి అని ఒక్క వాదన కూడా లేదు. కంత గచ్చిబౌలి భూములు.. ఆటవీ భూములని ప్రభుత్వం సైతం ఎక్కడా నోటిపై చేయలేదన్నారు. ఇది పూర్తిగా పరిశ్రమలు, ఇతర అవసరాలకు కేటాయించిన స్థలం మాత్రమేనని.. అటవీ భూమి కానే కాదన్నారు. నిజాం కాలం నుంచి ఈ భూమి ఇది బీడు భూమిగానే ఉందని కోర్టుకు తెలిపారు. అయితే, ఈ 400 ఎకరాలు పరిశ్రమల భూమి అని రికార్డుల్లో ఎక్కడైనా ఉందా? అని హైకోర్టు ఏజీని ప్రశ్నించింది. సర్వే నెంబర్ 25 లో ఉన్న ఈ భూములను పలు అవసరాలకు కేటాయిస్తూ వచ్చారని న్యాయస్థానానికి తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం రేపటి వరకు ఆ భూముల్లో పనులు ఆపాలని ఆదేశిస్తూ.. పిటిషన్పై విచారణను రేపటికి వాయిదా వేసింది.

# శామిక మహిళలు-కుటుంబ శ్రమ

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, పిల్లల చదువులు, పెద్దవారి ఆరోగ్యం ఖర్చులు మొదలైన కారణాల రీత్యా పట్టణాలలో మహిళా ఉద్యోగులు, కార్మికులకు సంఖ్య పెరుగుతోంది.ఏ రకమైన ఉద్యోగం చేస్తున్నా, ఉపాధి పొందుతున్నా వీళ్లందరికీ కుటుంబ శ్రమ మాత్రం తప్పట్లేదు. మగవాళ్లతో సమానంగా ఉద్యోగం చేస్తున్నా అనేక రంగాలలో సమానమైన జీతం, వేతనం పొందట్లేదు. పైగా ఇద్దరూ బయట కష్టపడి ఇంటికొచ్చాక కుటుంబ బాధ్యత మాత్రం మహిళలదే. పుట్టినప్పటి నుండి సమాజంలో చూస్తుండటం వల్ల దురదృష్టవశాత్తు పురుషులే కాదు చాలా మంది మహిళలు కూడా ఇదే భావంతో ఉన్నారు. ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దానితోపాటు వారు ఇంట్లో, కుటుంబానికి చేసే వంట, కూరగాయలు, సరుకులు తెచ్చుకోవటం, పిల్లల్ని, పెద్దవాళ్లని చూసుకోవటం, ఇల్లు సమర్ధించుకోవటం మొదలైన వేతనం లేని శ్రమ కూడా గతం కన్నా పెరుగుతోందని అనేక సర్వే నివేదికలు చెపుతున్నాయి. ఈ శ్రమకి గుర్తింపు కూడా ఉండట్లేదు. జీతం లభించే ఉద్యోగాలలో స్త్రీల పెరుగుదల పురుషులతో పోల్చినప్పుడు తక్కువగా ఉంది. కానీ కుటుంబ శ్రమలో పెరుగుదల మాత్రం పురుషుల కన్నా ఎక్కువగా ఉంది.

భారతదేశంలో 2019-2024 మధ్య వేతనం లభించే పనిలో పాల్గొంటున్న స్త్రీల సంఖ్య 15.5శాతం నుండి18శాతం అంటే 2.5శాతం పెరగగా, పురుషుల్లో ఈ పెరుగుదల 58.1శాతం నుండి 61.2శాతం అంటే 2.9శాతం ఉంది. వేతనం దొరికే శ్రమ అంటే స్వయం ఉపాధి, రెగ్యులర్ ఉద్యోగాలు, కాజువల్, కాంట్రాక్టు, స్కీం వర్కర్స్ మొదలైన వాలందరు ఇందులోకే వస్తారు.వేతనం లేని శ్రమ విషయానికి వస్తే 2019-2024 లెక్కల ప్రకారం పైన ఉదాహరించిన అన్ని కుటుంబ పనులతో పాటు ఇల్లు సర్దటం, బంధువుల్ని చూసుకోవటం, చెత్త చెదారం శుభ్రం చేయటం, అందరికీ భోజనం పెట్టటం, బాక్సులు సర్దటం, మొక్కలు పెంచటం, మొదలైన వేతనం లేని పనులలో (శ్రమ) మహిళల పని పురుషుల కన్నా రెండింతలు పెరిగింది. ఇందులో పిల్లల పెంపకం %-% అంటే పసిపిల్లలుగా వాళ్ల ఆలనాపాలనా చూడటం దగ్గర నించి స్కూల్‌కి పంపటం, తీసుకుని రావటం, చదివించటం మొదలైన అన్ని పనులు చూడటం, ఇంట్లో ఎవరైనా జబ్బుపడినా, పెద్దవాళ్లు, శారీరక మానసిక వైకల్యం కలిగిన వారు ఉన్నా వారి సంరక్షణ భారం ఎక్కువగా మహిళల పైననే పడుతోంది. ఇక్కడ మహిళలు అంటే ఆదాయంకోసం బయటికి వెళ్లి పనిచేస్తున్న వారు అనే సంగతి మనం గుర్తుంచుకోవాలి.ఈ పరిస్థితి కొద్దీ గొప్ప తేడాతో దేశం మొత్తం మీద ఒకటిగానే ఉంది. 2024 సర్వే నివేదికల ప్రకారం పట్టణాల్లో కుటుంబం పనిలో పురుషులు 20శాతం నుండి 40శాతం భాగం పంచుకుంటుండగా, స్త్రీలు 75శాతం నుండి 85శాతం బాధ్యత మోస్తున్నారు.

ఈశాన్య రాష్ట్రాలు ఇందుకు కొంతమంది మినహాయింపుగా ఉన్నాయి. సిక్కిం, అరుణాచలప్రదేశ్, నాగాలాండ్‌లో పురుషులు ఇంటి పనిలో యాభై శాతం బాధ్యత తీసుకుంటున్నారు. ఈ రాష్ట్రాల తర్వాత వరుసలో 44శాతం కేరళ ముందంజలో ఉంది. అదే మళ్లీ వేతనంతో పని (ఉద్యోగం) చేసే పురుషులు, స్త్రీల సగటును గమనిస్తే, ఇక్కడ కూడా సుమారు అన్ని రాష్ట్రాల్లో ఇంచుమించు ఒకే పరిస్థితి ఉంది. 55శాతం నుండి 65శాతం మంది వేతనంతో కూడిన పని చేస్తుంటే, స్త్రీలు కేవలం 10శాతంనుండి 25శాతం మాత్రమే ఉన్నారు. అందరికన్నా అత్యధికంగా తమిళనాడులో మహిళలు 25శాతం వేతనం వచ్చే పనుల్లో నిమగమై ఉన్నారు. బీహార్‌లో అత్యల్పంగా 9శాతం మంది, పది శాతంతో ఉత్తరప్రదేశ్ తర్వాత స్థానంలో ఉన్నాయి. తెలంగాణ 24శాతం, హిమాచల్ ప్రదేశ్ 23, కర్నాటక 22తో మెరుగైన స్థానంలో ఉన్నాయి. అయినా సరే ఈ రాష్ట్రాల్లో కూడా ఎనభై శాతం ఇంటిపని ఆడవాళ్లే చేస్తున్నారనేది వాస్తవం.



ఈ మొత్తం సమాచారాన్ని పరిశీలిస్తే మనదేశ పట్టణాల్లో మహిళలు ఇంటా బయటా తీవ్ర పని ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. పురుషులతో పోలిస్తే వేతనాలు వచ్చే పనుల్లో తక్కువ సంఖ్యలో అవకాశాలు పొందుతున్నారు. ఇంటి పని బాధ్యత మహిళదే అనే పాతకాలపు ఆలోచనలలో పెద్దగా మార్పు లేదు. గ్రామీణ మహిళల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమి లేదు. ఇంకా మరింత అధ్వన్నంగా ఉంది. పట్టణ మహిళలు చేసే అన్ని పనులతో పాటు వీరు ఇంకా కొన్ని పనులు అధికంగా చెయ్యాల్సి వస్తోంది. సరైన మౌలిక సదుపాయాలు లేనందువల్ల వాళ్లు దూరప్రాంతాల నించి నీళ్లు, వంటచెరుకు మొదలైన నిత్యావసర వస్తువులను తెచ్చుకోవటం మహిళల పనే. మారుమూల ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు తక్కువగ ఉండటంతో వారికి రోజువారీ ఉద్యోగానికి వెళ్లి రావటం కూడా కష్టంతో కూడినదే. పశువుల పోషణలో కూడా స్త్రీలు ఎక్కువ బాధ్యత తీసుకోవలసి వస్తుంది.

2025 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐక్యరాజ్య సమితి ప్రస్తుతం ప్రపంచంలో మహిళల స్థితిగతుల్ని అంచనా వేసి వారు వందశాతం సమానత్వం సాధించటానికి 2158 వరకూ, అంటే సుమారు మరో ఐదు తరాలు పడుతుందని వెల్లడించింది. మనదేశ పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు.

# ప్రజలలో మనోధైర్యం నింపేలా వరంగల్ సభ

నేతలతో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కేటీఆర్, హరీష్ రావుతో పాటు సమావేశానికి ఉమ్మడి మెదక్ జిల్లా కీలక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ, ఈ నెల 27న వరంగల్‌లో బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ ఆదేశించారు. ఇప్పటి నుంచే నియోజకవర్గాల వారిగా సన్నాహక సమావేశం పెట్టుకోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ఒక్కో నియోజకవర్గం నుంచి లక్ష మందికి తగ్గకుండా లక్షలాది మందితో సభ నిర్వహించేలా ప్లాన్ ఉండాలన్నారు. బీఆర్ఎస్ సిల్వర్‌జూబ్లీ సభ కోసం ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. బీఆర్ఎస్ సభకు సంబంధించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలన వింతగా ఉందని కామెంట్స్ చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# షిప్‌లో 2,500 కిలోల డ్రగ్స్.. భారత నౌకాదళం స్వాధీనం

సముద్ర మార్గాల ద్వారా ఓడల్లో అక్రమంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాపై భారత నౌకాదళం దృష్టిసారించింది. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేసింది. ఒక షిప్ నుంచి 2,500 కిలోల మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నది. భారత నావికాదళానికి చెందిన ఫ్రంట్‌లైన్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కాష్ యుద్ధ నౌక ఈ ఆపరేషన్‌లో కీలక పాత్ర పోషించింది. మార్చి 31న పశ్చిమ హిందూ మహాసముద్రంలో కొన్ని నౌకల అనుమానాస్పద కదలికలపై ఇండియన్ నేవీకి సమాచారం అందింది. కాగా, యుద్ధ నౌక ఐఎన్ఎస్ తార్కాష్ ను రంగంలోకి దించారు. పీ81 సముద్ర నిఘా విమానం, ముంబైలోని మారిటైమ్ ఆపరేషన్స్ సెంటర్‌తో సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. అనుమానాస్పద నౌకలను తనిఖీ చేశారు. ఒక షిప్‌ను అడ్డగించారు. తార్కాష్ యుద్ధ నౌకలోని హెలికాప్టర్ ద్వారా మెరైన్ కమాండోలు, స్పెషలిస్ట్ బోర్డింగ్ బృందాలు ఆ షిప్‌లోకి చేరుకున్నాయి. దాని సిబ్బందిని ప్రశ్నించారు. మరోవైపు ఆ షిప్‌లోని కార్గో కంపార్ట్‌మెంట్లను మెరైన్ కమాండోలు చెక్ చేశారు. దీంతో 2,386 కిలోల హషీష్, 121 కిలోల హెరాయిన్‌తో సహా2,500 కిలోల మత్తు పదార్థాలు లభించాయి. ఈ నేపథ్యంలో ఆ ఓడను ఐఎన్ఎస్ తార్కాష్ నియంత్రణలోకి తీసుకువచ్చినట్లు నేవీ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా, ఇలాంటి ఇతర నౌకల గురించి ఆ షిప్ సిబ్బందిని సమగ్రంగా ప్రశ్నిస్తున్నట్లు వెల్లడించారు.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించిన ప్రభుత్వం

అక్షర విజేత, హైదరాబాద్:

లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్ఆర్ఎస్) రాయితీ గడువును తెలంగాణ ప్రభుత్వం పొడిగించింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. గత నాలుగేళ్లుగా పెండింగులో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలును ప్రభుత్వం కల్పించిన విషయం తెలిసిందే. ఎల్ఆర్ఎస్ ఫీజును 25 రాయితీతో చెల్లించేందుకు మార్చి 31 వరకు గడువు ఇచ్చింది. తాజాగా ఆ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ ఆశించిన మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్నంతమేర స్పందన రాలేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పొడిగింపు ఈ నిర్ణయం తీసుకుంది.

# హత్య కేసునులో 8 మందికి రిమాండ్...!



అక్షరవిజేత సంగెం

మండలంలోని గవిచర్ల గ్రామంలో ఉగాది పండుగ రోజున గుండా బ్రహ్మయ్య జాతర ఉత్సవాలు జరుగుతుండగా అక్కడికి కుంటపల్లి గ్రామానికి చెందిన చిర్ర బన్నీ తండ్రి రాజు,21 సంవత్సరాలు.ఆదివారం రోజున తన స్నేహితులతో కలిసి జాతరకు రాగా అక్కడ చిర బన్నీ సిగారేట్ తాగుతూ ఉండగా అక్కడే ఉన్న వేల్పుల సిద్ధు,21 సంవత్సరాలు వాసన వస్తుందని,పక్కకు పొమ్మనగా బన్ని వెళ్ళిపోయాడు.మళ్ళి కొద్దిసేపు అయినాక తిరిగి వచ్చి ఇద్దరు గోడవ పడ్డారు.కోపం పెంచుకున్న సిద్దు అతని బందువులు అయినా గుండేటి సునీల్,30 సంవత్సరాలు,గుండేటి మహేందర్,30 సంవత్సరాలు,గుండేటి కోమ్మాలు,62 సంవత్సరాలు,గుండేటి కార్తిక్(పరారిలో ఉన్నాడు).గుండేటి రాజు,43 సంవత్సరాలు,మెట్టుపల్లి భరత్ ,27 సంవత్సరాలు,గుండేటీ రాజకుమార్,24 సంవత్సరాలు,మెట్టుపల్లి చిన్న భరత్,23 సంవత్సరాలు లను ఫోన్ చేసి పిలిపించారు.గుండేటి సునీల్ మా అల్లున్ని తో గొడవ పడుతవరా అని అంటూ..మహేందర్,కొమ్మలు కార్తీక్ లు బన్ని మేడ పై డొక్కలో చాతి పై కొట్టగా కింద పడటంతో కొమ్మాలు పొత్తి కడుపులో తన్నినాడు.ఆ సమయములో గుండేటి రాజు,43 సంవత్సరాలు,మెట్టుపల్లి భరత్ 27 సంవత్సరాలు,గుండెటి రాజకుమార్,24 సంవత్సరాలు,మెట్టుపల్లి చిన్న భరత్ ,23 సంవత్సరాలు అను వారు చిర్ర బన్నీ అన్నను అతని స్నేహితులను అనగాబట్టి,విచక్షణ రహితంగా కొట్టడం,తన్నడం వలన చిర్ర బన్నీ మృతి చెందినాడు.మృతుని అన్న చిర్ర శివ ఇచ్చిన దరఖాస్తు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి బుధవారం రోజున నమ్మదగిన సమాచారం మేరకు పర్వతగిరి మండలంలోని శ్రీనగర్ క్లాస్ రోడ్ వద్ద గల మామిడి తోట వద్ద 08 మంది నిందితులని పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఆటో,రెండు మోటార్ సైకిల్ ఐదు సెల్ ఫోన్స్ స్వాదినం చేసుకోవడం జరిగినదని,ప్రస్తుతం కార్తిక్ పరారిలో ఉన్నట్లు కార్తిక్ దొరకగానే రిమాండ్ కు తరలిస్తామని తెలిపారు.ఈ 8మంధిని గురువారం రోజున రిమాండ్ పంపించడం జరుగుతుందని ఏసిపి తిరుపతి పత్రిక సమావేశంలొ తెలిపారు.అనంతరం ఈ కేసును అనాతికాలంలొ చెందించిన పర్వతగిరి సిఐ బి.రాజగోపాల్,సంగెం ఎస్సై ఎల్.నరేష్ ను అభినందించారు

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం





అక్షర విజేత కృష్ణ

దేశంలోనే పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసే రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనని, ఈ నిర్ణయం చరిత్రాత్మకమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. మక్తల్ శాసనసభ్యులు వాటి శ్రీహరి ఆదేశాల మేరకు మండలంలోని ముదుమాల్ గ్రామంలో రేషన్ షాప్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నారని, ఈ పథకం పేదల గుండెల్లో చిరకాలం నిలుస్తుందన్నారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 6 కిలోలు చొప్పున నిరుపేదలందరికి ఉచితంగా రేషన్ సన్న బియ్యం పంపిణీ చెయ్యనున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజప్ప గౌడ శ్రీనివాస్ రెడ్డి యువజన అధ్యక్షులు సర్వరాజ్ రేషన్ డీలర్ భారతి పంచాయతీ సెక్రటరీ రాజు పల్లె సురేష్ కంద్రు తిమప్ప తిరుమల రెడ్డి గడుగు వెంకటేష్ బాలరాజ్ డి రాఘవేంద్ర బస్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌పై అనుచిత వ్యాఖ్యలు.. బిజెపి కార్యకర్త, యూట్యూబర్‌ను చితకబాదిన మహిళలు

## యూట్యూబ్ ఛానల్ పెట్టుకుని బ్లాక్ మెయిల్ పాల్పడుతున్న గిరీష్ దారమేనీ అరెస్ట్

అక్షర విజేత రాజేంద్రనగర్



రాజేంద్రనగర్ అత్తాపూర్ ప్రాంతంలోనీ యూ ట్యూబర్, కాషాయ కార్యకర్త దారమోని గిరీష్ ను బిజెపి మహిళా కార్యకర్తలు బట్టలు ఊడదీసి కొట్టి, చెప్పులు మెడకు వేసి పోలీసుల ముందే ఉరికించారు. జర్నలిస్ట్ ముసుగులో యూ ట్యూబర్ అయిన గిరీష్ దారమోని 'ద చిత్రగుప్త్' అనే ఒక యూట్యూబ్ ఛానల్ పెట్టుకొని బ్లాక్ మెయిల్ దందాలకు పాల్పడుతున్నాడు. జర్నలిస్టుగా ఎక్కడా పనిచేయలేదు, పక్కా బిజెపి కార్యకర్త, నిత్యం బలుపు మాటలతో తన యూ ట్యూబ్ లో విమర్శలు చేస్తున్నాడు. ఇద్దరు బిజెపి నాయకుల ప్రోద్భలంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు వ్యతిరేకంగా, అసత్య ప్రచారానికి తెర తీసి మహిళతో లేని సంబంధాన్ని అంటగట్టాడు. బిజెపి చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్రలో చురుగ్గా పాల్గొని, అనేక ఉద్యమాలు చేపట్టి జైలుకు వెళ్లిన మహిళా కార్యకర్తపై గిరీష్ అసహ్యంగా, అనుచిత విమర్శలు చేశాడు.

అన్నాచెల్లెళ్లాంటి వాళ్లకు అక్రమ సంబంధం అంటగడుతూ తన యూట్యూబ్ ఛానల్ లో అసత్య ప్రచారం చేశాడు. తనపై అసహ్యకరమైన వ్యాఖ్యలపై ప్రశ్నించడానికి వెళ్లిన మహిళా కార్యకర్తలపై గిరీష్ తన ఆఫీసులో మిరప కారం పొడితో దాడి చేశాడు. దాంతో ఆగ్రహించిన మహిళా కార్యకర్తలు గిరీష్ మెడకు చెప్పులు వేసి, బట్టలు ఊడదీసి దేహశుద్ధి చేసి ఉరికించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని గిరీష్ కు మహిళా కార్యకర్తల హెచ్చరించారు. పద్ధతి మార్చుకోకపోతే మరోసారి దాడి చేస్తామని, నగర వీధుల్లో ఊరేగిస్తామని తీవ్రంగా హెచ్చరించారు. పైసలు ఉన్నాయని ప్రతివాడు యూ ట్యూబ్ పట్టుకుంటే గిట్లనే దేహశుద్ధి ఉంటుందని తెలియజేశారు.



# భద్రాచలం కళ్యానానికి తరలిన 250కిలోల గోటి తలంబ్రాలు

- జడ్జి ప్రియాంక చేతుల మీదుగా రామకోటి రామరాజుకు అందజేత
- కోటి తలంబ్రాల కార్యక్రమం ఒక అద్భుత గట్టం
- రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘమన్న
- గజ్వేల్ సివిల్ జడ్జి ప్రియాంక

అక్షర విజేత గజ్వేల్:

భద్రాచల సీతారాముల కళ్యానానికి మన తెలంగాణ రాష్ట్రం నుండి గత 40రోజుల నుండి గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు గ్రామ, గ్రామాన తిరిగి ప్రతి భక్తునిచే రామ నామాన్ని స్మరింపజేసి. 250కిలోల గోటి తలంబ్రాలను సిద్ధం చేపించి రాముని మీద ఉన్న అపారమైన రామభక్తిని చాటుకున్నాడు. గజ్వేల్ వాసి రామకోటి రామరాజుఈ కార్యక్రమాని సివిల్ జడ్జి ప్రియాంక గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని త్రిశక్తి ఆలయంలో పూజలు జరిపి 250కిలోలకు సంబందించిన కళశాలను సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు చేపట్టిన గోటి తలంబ్రాల కార్యక్రమం అద్భుతం అని కొనియాడారు. మూడోసారి భద్రాచల రాముని కల్యానానికీ గోటి తలంబ్రాలు లక్షల మంది భక్తులచే ఓలిపించి అందించడం, లక్షల మంది భక్తులచే రామకోటి వ్రాయించడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అమోఘం అని కొనియాడారు. మా చేతులు మీదుగా భక్తితో ఓలిచిన తలంబ్రాలు సాక్షాత్తు రామయ్య కళ్యానానికి వెళ్లడం



వెళ్లడం మా అదృష్టం అన్నారు. 250కిలోల తలంబ్రాలలో నా వంతుగా ఓలిచి అందించే భాగ్యం కలగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



అక్షర విజేత మోమిన్ పెట్

తెలంగాణ రాష్ట్ర శాసన సభపతి వికారాబాద్ శాసన సభ్యులు ప్రసాద్ కుమార్ సార్ గారి ఆదేశాల మేరకు ఈరోజు మొమిన్ మండల కేంద్రము లో ఈ రోజు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమన్ని ప్రారంభించిన మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్న గారు

ఈ కార్యక్రమంలో వీణా విజయలక్ష్మి మేడం గారుడి.టి సురేష్ సార్ గారుఆర్.ఐలు మరియు పంచాయతీ సెక్రటరీ గారుపాల్గొనడం జరిగింది.



# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటపటిమను ఆదర్శంగా తీసుకోవాలి




## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్,

డిబీసీడిఓకె ఉపేందర్, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబీసీడిఓ భీమరాజు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఢిల్లీలో బీసీల పోరుగర్జనలో నిజామాబాద్ బీసీ సంక్షేమ సంఘం నాయకులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42శాతం కు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నినదించిన మేమెంతో మాకు అంత వాటా అనే నినాదంతో ఢిల్లీలో బుధవారం చేపట్టిన బీసీల పోరు గర్జన లో నిజామాబాద్ జిల్లా నుండి బీసీ సంక్షేమ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద బీసీ పోరు గర్జన పేరుతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొన్న నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగర అధ్యక్షులు దర్శనం దేవేందర్, కొయ్యడ శంకర్, కరిపె రవీందర్, చంద్రమోహన్, శ్రీలత, చంద్రకాంత్, సిరివేణు, సంతోష్, వాల్మీకి నరేష్, మురళి, అజయ్, వాసం జయ పాల్గొన్నారు.

## హెచ్‌సీయు భూముల అమ్మకాలపై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి

ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా సమితి అధ్వర్యంలో గిరిరాజ్ డిగ్రీ కాలేజ్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ నిన్న యూనివర్సిటీలో భూములను చదును చేస్తున్న జెసిబిల అడ్డుకోవడానికి భూములను రక్షించుకోవడానికి వెళుతున్న విద్యార్థులను పోలీసులు అక్రమంగా అడ్డుకొని ఇష్టానుసారంగా వారిని అరెస్ట్ చేయడం సరికాదని,ప్రజా పాలనలో విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాలపై మొండిపట్టుకు పోకుండా యూనివర్సిటీలో ఉన్నతమైన ప్రమాణాలు, పరిశోధనలతో, నాణ్యమైన విద్యతో దక్షిణ భారతదేశంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ప్రత్యేకమైన గుర్తింపు పొందని,భవిష్యత్తులో మరిన్ని రీసెర్చ్ సెంటర్లు,ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తే వందలాది ఎకరాల భూమి అవసరం ఉంటుందని, యూనివర్సిటీ భూముల రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలని,రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి తన వద్ద విద్యశాఖ పెట్టుకుని ఇలా యూనివర్సిటీ భూములు అమ్మడం సిగ్గు చేటని అన్నారు. భూములు అమ్మడానికే రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ పెట్టుకున్నాడని,ప్రభుత్వ ఏడో గ్యారెంటీ యూనివర్సిటీ భూమి అమ్మడమేనా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పి విద్యార్థులు ఉండే యూనివర్సిటీలో వందలాది పోలీసులతో పాలన చేయడం దుర్మార్గమని, ఇది ప్రజా పాలన కదాని పోలీసుల పాలనగా మారిందని,వెంటనే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాల నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి,నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ,నాయకులు వంశీ,శివాజీ,రమేష్, తేజు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్ షాప్ యజమానికి కత్తితో బెదిరించిన వ్యక్తి రిమాండ్

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :



వైన్ షాపునకు వెళ్లి కత్తితో బెదిరించి డబ్బులు డిమాండ్ చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. గతనెల 31వ తేదీన బోధన్ రోడ్డులో ఉన్న దుర్గా వైన్స్ కు షేక్ అల్తాఫ్ అనే వ్యక్తి వెళ్లి మద్యం విక్రయిస్తున్న సతీశ్ రెడ్డి, నాగరాజును బెదిరించాడు. డబ్బులు ఇస్తారా? లేదా అంటూ వైన్ షాపు నిర్వాహకులతోపాటు అక్కడికి మద్యం కొనుగోలు చేసేందుకు వచ్చిన వారిని కూడా అల్తాఫ్ కత్తితో బెదిరించాడు. పసునూరి విశ్వక్ కాంత్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు అల్తాఫ్ పై కేసు నమోదు చేసి రి మాండ్ కు తరలించామని ఎస్ హెచ్ వో తెలిపారు.

# కెసిఆర్ ప్రభుత్వంలో హరితహారం, రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో హరిత సంహారం

### జీవకోటి మనుగడకు చెట్లు అత్యవసరం
### మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయొద్దని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న హెచ్.సి.యూ విద్యార్థులు, ప్రొఫెసర్లను గవర్నమెంట్ అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆవేదనను వ్యక్తం చేశారు. వారిపై లాటిచార్జి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూములను అమ్మ వద్దని చిలుక పలుకులు పలికి, ఇప్పుడు 400 ఎకరాల ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికి పూనుకోవటం దుర్మార్గమని మండిపడ్డారు. కెసిఆర్ హయాంలో గ్రీన్ కవరేజ్ పెరిగి, ప్రపంచంలోనే హైదరాబాద్ పట్టణం గ్రీన్ సిటీగా గుర్తింపు పొందిందని అన్నారు.

కెసిఆర్ గవర్నమెంట్ లో హరితహారం జరిగితే, రేవంత్ రెడ్డి గవర్నమెంట్ లో హరిత సంహారం జరుగుతుందని అన్నారు.రేవంత్ రెడ్డి గవర్నమెంట్ వచ్చాక, గ్రీన్ కవరేజ్ తగ్గడం, భూగర్భ జలాలు తగ్గడం చూస్తూ ఉంటే, భావితరాలకు సహజ సంపదను దూరం చేయడమే అనిపిస్తుందని అన్నారు.కొన్ని దేశాలలో కలుషితమైన వాతావరణంతో ఇప్పటికే ఆక్సిజన్ క్లబ్బులు ఏర్పడటం మనం గుర్తుపెట్టుకోవాలి. అటువంటి పరిస్థితి మన దేశంలో, మరీ ముఖ్యంగా మన రాష్ట్రంలో రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు .ఆడ రాక పాత గజ్జలు అన్నట్లు పరిపాలన చేతగాక, చేతులెత్తేసిన కాంగ్రెస్ సర్కారు, ఈ విధమైన చర్యలు చేయడం దారుణమని అన్నారు. మన హైదరాబాద్ పట్టణము మోస్ట్ లివబుల్ సిటీ గా గుర్తింపు పొందిందని, దాన్ని అలాగే కొనసాగించే బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టడం అనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి సన్న బియ్యం అందిస్తాం



### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

అర్హులైన ప్రతి పేదవాడికి సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం దారూర్ మండలం కేరెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, ధారూర్ లోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేద తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దారూర్ మండలంలో షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి సహాయ నిధి కింద 5 లక్షల 65 వేల రూపాయల చెక్కులను 9 మంది లబ్ధిదారులకు స్పీకర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, తహసిల్దార్ సాజిదా బేగం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

అక్షర విజేత: చిగురుమామిడి:



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోనీ తొలి తెలంగాణ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీఫ్లోర్ లీడర్,తాజ మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ళపల్లి తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.సర్వాయి పాపన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బహుజన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలుస్తుందని వారు అన్నారు.సర్వాయి పాపన్న గౌడ్ మొగల్ పాలనలోని అన్యాయాలను ఎదిరించి, బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి సామ్రాజ్యవాదంపై తిరుగుబాటు చేశారని. గోల్కొండను పాలించిన తొలి బహుజన చక్రవర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. మొగల్ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా అనాగరిక వర్గాలను ఐక్యం చేసి ప్రజాస్వామ్య భావజాలాన్ని ప్రచారం చేసిన ఆయన జీవితం నుంచి భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండారుపల్లి చంద్రం గౌడ్, ముదీమాణిక్యం గౌడ సంఘం అధ్యక్షుడు ముంజ వెంకన్న గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,జిల్లా నాయకులు బుర్ర పరశురాములు గౌడ్, సుందరగిరి గౌడ సంఘం ఉపాధ్యక్షులు కక్కెర లక్ష్మీనారాయణ గౌడ్, మైనార్టీ నాయకులు సర్వర్ పాషా, తాళ్లపల్లి భాస్కర్ గౌడ్, బూరుగు సంజీవ్ గౌడ్, బండారుపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య గౌడ్, బండారుపల్లి రాయమల్లు గౌడ్, పచ్చిమట్ల లింగమూర్తి గౌడ్, బుర్ర సదానందం గౌడ్, కాటం అనిల్ గౌడ్, బండారుపల్లి తిరుపతి గౌడ్, బుర్ర సంపత్ గౌడ్, కక్కెర రాములు గౌడ్ పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి



### అసెంబ్లీ స్పీకర్‌కు టీయస్ యూటీఎఫ్ నాయకుల వినతి

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

వికారాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఏడి సూపరింటెండెంట్ 2 పోస్టులు, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ పోస్టులను భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వెంకటరత్నం జిల్లా కార్యదర్శి పవన్ కుమార్, వినోద్ కుమార్ బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖలో ఉద్యోగ, ఉపాధ్యాయులు 7,000 మందికి పైగా వారి సమస్యలు పరిష్కరించడానికి వికారాబాద్ జిల్లా జిల్లా విద్యాశాఖలో 14 పోస్టులకు గాను 6గురు మాత్రమే పనిచేస్తున్నారని, 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని జాప్యాన్ని నివారిం చాలని స్పీకర్ తగిన చర్యలు తీసుకొని వెంటనే పోస్టులను,భర్తీనీ శాశ్వతం గాని, డిప్యూటేషన్ ద్వారా గాని భర్తీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని డి.యస్.ఇని ఆదేశించా లని కోరగా స్పీకర్ స్పందిస్తూ డియస్.ఇతో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారనీ తెలిపారు. సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపిఎస్





**అక్షర విజేత కృష్ణ**

జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలలో మొదటి బుధవారం సైబర్ నేరాలపై కళాశాలలో పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి, సైబర్ నేరానికి గురైతే 1930 గుర్తుకు రావాలి సైబర్ నేరగాలు చూపే మోసపూరిత ఆశలు మీకు గిఫ్ట్ లు వచ్చాయని, మీరు లక్కీ డ్రా లో గెలుపొందారాని, ఆన్లైన్లో తక్కువ ధరకే వాహనాలు, వస్తువులు దొరుకుతున్నాయని ఇలా మోసాలు చేయడం జరుగుతుంది. వాటిని నమ్మరాదు అని పోలీసులు అవగాహన కల్పించారు.కస్టమర్ కేర్ నెంబర్ను సంబంధిత వెబ్సైట్ నుండి మాత్రమే తీసుకోవాలి సైబర్ నెరజాలు గూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు జాగ్రత్తగా ఉండండి.

మీకు కాల్ చేసి కస్టమర్ కేర్ వాళ్లు ఏదైనా లింక్స్ ద్వారా కానీ ఫోన్ కాల్ లో గాని మీ బ్యాంక్ వివరాలు అడిగినా లేదా ఏదైనా యాప్ ఇన్స్టాల్ చేయమని చెప్పినా వాళ్ళు సైబర్ మోసగాలని గుర్తించండి.

ఎవరైనా మిమ్మల్ని మెసేజ్ ఫోన్ కాల్స్ ద్వారా మీకు బ్యాంక్ వివరాలు అడిగితే వాళ్ళు సైబర్ నేరగాలని గుర్తించండి బ్యాంకు వారు మరియు ఏ కస్టమర్ కేర్ సంస్థ వారైనా మీ బ్యాంకు వివరాలు మరియు ఓటీపీని అడగరని గుర్తించుకోండి.

గూగుల్లో కంటికి కనిపించిన ప్రతిదీ నమ్మకండి కొంచెం ఆగి ఆలోచించండి అది సైబర్ మోసం కూడా ఉండవచ్చు.

మీకు తెలియని వ్యక్తులు కాల్ చేసి కానీ మీ ఫోన్ లో లింకు ద్వారా కానీ మీ బ్యాంకు ఖాతా వివరాల గురించి అడిగితే వాళ్ళు ఆన్లైన్ మోసగాలని గుర్తించండి.

ఆన్లైన్ లోన్ ఆప్ లను మీ ఫోన్లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు మరియు మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారు తర్వాత లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని ఆ వివరాలతో మిమ్మల్ని వేధింపులకు గురిచేస్తారు జాగ్రత్త అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీ పేరు మీద మా యాప్ లో లోన్ వచ్చింది కావాలంటే యాప్ ఇన్స్టాల్ చేసి చెక్ చేసుకోండి అంటే నమ్మకండి ఆ యాప్ ద్వారా మీ వ్యక్తిగత వివరాలు సేకరించి మోసం చేస్తారు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దానిని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తాయని చేస్తే నమ్మకండి అది సైబర్ మోసం అని తెలుసుకోండి ఇంటర్నెట్లో ఓటీపీ బ్యాంక్ కార్డ్ వివరాలు అడ్రస్ వంటి సమాచారాన్ని పంచుకోవడం ప్రమాదకరం కంపెనీ నుంచి వచ్చిన మెసేజ్ లాగా కనిపించిన అందులో లింక్స్ ని క్లిక్ చేయకూడదు బ్యాంకు వారు కేవైసీ మరియు పాన్ కార్డు అప్డేట్ కోసం ఎలాంటి మెసేజ్లు పంపరు. అనవస లింక్స్ ని మెసేజ్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు కొత్త వ్యక్తులు నుండి వీడియో కాల్స్ చేసిన, మెసేజ్లు చేసిన వాటికి స్పందించరాదు.పై స్థాయి అధికారుల ఫోటోలు వాట్సప్ డీపీ లు గా పెట్టి మిమ్మల్ని డబ్బులు పంపమని అడుగుతారు అలాంటి వారిని నమ్మి డబ్బులు వేయరాదని అవగాహన కల్పించారు. పోలీసులు జిల్లా పరిధిలో ప్రజలకు, విద్యార్థులకు సైబర్ నేరాలపై ఈరోజు విస్తృతంగా అవగాహన కల్పించి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే 1930గుర్తుకు రావాలి, వెంటనే 1930 లేదా డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమలలో పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**బీ.సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తి అందరికీ అనుసరణీయమని వక్తలు పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి రాచరిక వ్యవస్థలోని దౌర్జన్యాలను ఎండగడుతూ, సర్వాయి పాపన్న గౌడ్ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నులు లేని వ్యవస్థను నెలకొల్పి గొప్ప పరిపాలనను అందించారని కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా సామాన్యులకు ఫలాలు అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గీత కార్మికులు ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి స్రవంతి, సహాయ అధికారి నర్సయ్య, సి.గంగాధర్, గౌడ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణ గౌడ్, గౌడ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారయ్య గౌడ్, నాయకులు చెరకు లక్ష్మణ్ గౌడ్, రత్నాకర్ గౌడ్, తాళ్లపల్లి రాజా గౌడ్, సేపూరి సుమన్ గౌడ్, నాగరాజు గౌడ్ బండి సాయా గౌడ్ మాజీ కార్పొరేటర్ ఉమా శ్రీనివాస్ గౌడ్, అధిక సంఖ్యలో గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

# మామడలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పర్యటన

## పదో తరగతి పరీక్షా కేంద్రం, చౌకధరల దుకాణాల ఆకస్మిక తనిఖీ!





**అక్షరవిజేత మామడ:**

పదవ తరగతి పరీక్షల చివరి రోజైన బుధవారం మామడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, సిబ్బంది, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్ కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు జరగాలన్నారు.అదేవిధంగా మండల కేంద్రం లో ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితం గా అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకం లో బయోమెట్రిక్ ఈపోస్ డివైస్ మరియు ఐరిష్ యంత్రాల పనితీరును కూడా పరిశీలించి రేషన్ లబ్ధిదారులతో ముచ్చటించారు. ఎలాంటి అవతవకలు లేకండా పంపిణీలో పారదర్శకం గా వుండాలని రేషన్ డీలర్లకు సూచించారు.కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారి పరుశురాం, తహసిల్దార్ శ్రీనివాస్ రావు, ఇతర అధికారులు , సిబ్బంది ఉన్నారు.


# రేషన్ షాపులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీలో గల పలు రేషన్ దుకాణాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన నేపథ్యంలో, లబ్దిదారులకు సజావుగా బియ్యం పంపిణీ చేస్తున్నారా లేదా అని పరిశీలన జరిపారు. 23, 31 నెంబర్ రేషన్ షాపులను సందర్శించి, బియ్యం పంపిణీ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రేషన్ కార్డులు కలిగిన కుటుంబాల లోని సభ్యుల సంఖ్యకు అనుగుణంగా బియ్యం నిల్వలు కేటాయించబడ్డాయా అని ఆరా తీశారు. ఇప్పటి వరకు ఎంత పరిమాణంలో బియ్యం పంపిణీ జరిగింది, ఇంకా ఎంత మందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవాంతరాలు తావులేకుండా సజావుగా బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని రేషన్ డీలర్లు సంధ్యారాణి, గంగామణిలను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# మెదక్ నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు సన్నాహక సమావేశం






**అక్షర విజేత గజ్వేల్:**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్ల నేపథ్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు బుధవారం మర్కూక్ మండలం ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్ర నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీశ్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షుడు కె. ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు చింత ప్రభాకర్,మాణిక్ రావు,మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, పార్టీ నేతలు జైపాల్ రెడ్డి, ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు.ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నేతలు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, గణేష్ బిగాల గుప్త, గంప గోవర్ధన్, జాజుల సురేందర్, హనుమంత్ షిండే,నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు అశన్న గారిజీవన్ రెడ్డి, కామారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఆయేషా షకీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేది ఒక్క కిలో బియ్యం మాత్రమే

**బిజెపిమండల అధ్యక్షులు ఊర నవీన్ రావు**

**అక్షర విజేత, గణపురం:**



ప్రతి ఏడాదికి పదివేల కోట్లు ఖర్చు చేస్తున్న కేంద్రం ఒక్కో కిలో కు40 రూపాయలను వెచ్చిస్తున్నది.ఈ మొత్తం కూడా కేంద్రమే భరిస్తున్నది అలాగే కరోనా ఆపద సమయం నుంచి పేదలకు ఇబ్బంది కాకుండా ఉచిత పథకాన్ని నిరాటంకంగా ఇప్పటికీ కేంద్రం కొనసాగిస్తున్నది కేంద్రం ఐదు కిలోలు అందియగా రాష్ట్రం ఒక్కకిలోమాత్రమేకలుపుతున్నరు

సన్నబియ్యానికి 10 రూపాయలు మాత్రమే కలిపిన రాష్ట్ర ప్రభుత్వం దీంతో మొత్తం మేమే ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుతుంది ఇవన్నీ స్థానిక ఎన్నికల కోసమే మీరు చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లో విఫలమై ప్రజలను మార్చడానికి కేంద్ర పథకాన్ని కూడా వాడుకోవడానికి దిగజారారు ఇక మీ మాయ మాటలుప్రజలు నమ్మరు.రాబోయే కాలంలో స్థానికఎన్నికల్లో కాంగ్రెస్ కనుమరుగైపోతుంది అన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు సాయన్న సేవలు మరువలేనివి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి**



**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత ముక్కెర సాయన్న గౌడ్ సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో ఘనంగానిర్వహించారు. మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేనిసేవలుఅందించారన్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ఇటు పార్టీ శ్రేణులు, అటు ప్రజల గుండెల్లోఅలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్రవేసున్నార న్నారు.భౌతికంగా సాయన్న మన మధ్య లేకపోయినా ఎప్పుడూ మన మనస్సులోనే ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులుబైరగానికుమారస్వామి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పొలసాని లక్ష్మీ నరసింహరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య,పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్ చారి,ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్ వైపు వెళ్లొద్దు

**ఆన్లైన్ యాప్ ల బారినపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు**
**మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్**



**అక్షరవిజేత, పాపన్నపేట**

యువత బెట్టింగ్, ఆన్లైన్ యాప్ ల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. సైబర్ నేరాలు, బెట్టింగ్ ల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు పాపన్నపేటలో బుధవారం అవగాహన కల్పించారు.మొబైల్ ఫోన్ల లోకి వచ్చే మోసపూరిత లింకులను ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయవద్దని సూచించారు.అపరిచిత వ్యక్తులకు నగదు బదిలీలు చేయవద్దన్నారు.యువకులు బెట్టింగ్ యాప్ ల బారిన పడి మోసపోవద్దని సూచించారు.బెట్టింగ్ బారిన పడి ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలని సూచిస్తూ,పలు సూచనలు చేశారు.మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, పోలీసు సిబ్బంది, తదితరులున్నారు.

# హెచ్‌సియూ భూముల నుండి బుల్డోజర్లను వెనక్కి పిలిపించాలి



## విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల నుండి తక్షణమే బుల్డోజర్లను వెనక్కి పిలిపించాలని,విద్యార్థులపై పోలీసు నిర్బంధాన్ని ఎత్తివేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ నగర కార్యదర్శి ఎం. ఎం.సుధాకర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో అనేక రకాల వృక్షాలకు జంతువులకు పర్యావరణానికి నిలయంగా ఉన్న భూముల్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించడం సరైంది కాదన్నారు. పండగ సెలవురోజు,అర్ధరాత్రి సమయంలో బుల్డోజర్లతో పర్యావరణ విధ్వంసానికి పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఈ విధ్వంస కాండను నిరసించిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేస్తూ అక్రమ కేసులు పెట్టి,జైలుకు పంపడం అన్యాయమన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యతంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జిని అధికారంలో ఉన్న రాష్ట్రంలో అదే బుల్డోజర్ పద్ధతులను పాటించడం ఆ పార్టీ ద్వంద వైఖరిని తెలియజేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బేషజాలకు పోకుండా,హెచ్సీయూ విద్యార్థులతో విద్యార్థి సంఘాలు,రాజకీయ పార్టీలతో చర్చలు జరిపి తగు పరిష్కారం రూపొందించాలన్నారు. తక్షణమే చెట్ల తొలగింపు ప్రక్రియను ఆపేసి,విద్యార్థులపై నిర్బంధాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిచో విద్యార్థులు,ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్,పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబా,టియుసిఐ జిల్లా నాయకుడు ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీలో ప్రపంచ ఆటిజం దినోత్సవంపై అవగాహన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**



నగరంలోని మారుతినగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి మానసిక దివ్యాంగుల పాఠశాలలో బుధవారం ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవాని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం అనేది ప్రతి 4,000 మంది పిల్లల్లో ఒకరికి వస్తుందని దీనిపై ఎన్నో అధ్యయనాలు జరిగినప్పటికీ ఆర్టిజం పిల్లలు ఏ కారణం వల్ల పుడతారో ఏ కారణాల వల్ల పుడతారో తెలవలేదని చాలామంది చాలా విధాలుగా అపోహలు పడతారని ప్రధానంగా ఆటిజం పిల్లలు అధికంగా పోన్ వాడడం వల్ల,జన్యుపరమైన లోపాల వల్ల ,తల్లి గర్భవతిగా ఉన్నప్పుడు వచ్చే జాండీస్ వల్ల,పౌష్టికాహార లోపం వల్ల ఆటిజం పిల్లలు పుడతారని ప్రజలు అపోహబడుతారు కానీ వీరు ఏ కారణాల వల్ల పుడతారు అనేది ఇంతవరకు ఏ అధ్యయనం నిరూపించలేదన్నారు. ఆటిజం పిల్లల్లో కొంతమందికి నార్మల్ ఆక్టివ్ ఉంటుందని కానీ వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలి తల్లిదండ్రులకు అవగాహన లేదని చాలా చాలామంది ప్రముఖ వ్యక్తులను చూసినట్లయితే ఆల్బర్ట్ ఐన్స్టీన్,స్టీవ్ జాబ్స్,ఎలాన్ మాస్క్,అబ్రహం లింకన్ లాంటి ప్రముఖ వ్యక్తులు ఆర్టిజం పారిన పడినప్పటికీ ఉన్నత శిఖరాలను చేరుకోగలిగారని కానీ ఇలాంటి పిల్లలకు ఎలాంటి శిక్షణ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందుతారో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని డాక్టర్ రవితేజ తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా వచ్చిన డాక్టర్ వికాస్ మానసిక వైద్య నిపుణులు మాట్లాడుతూ ఆటిజం పిల్లల ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల వారు నేర్చుకోగలుగుతారని వారిని ఎలాంటి ఒత్తిడికి గురి చేయరాదని ఆటిజం పిల్లలు చిన్న వయసులోనే అది నేర్చుకో ఇది నేర్చుకో అలా ఉండాలి ఇలా ఉండాలి అని ఒత్తిడికి గురి చేస్తారని, ఈ ఒత్తిడి వల్ల వారు నేర్చుకోలేకపోతారని నార్మల్ పిల్లలు నేర్చుకున్నంత స్పీడ్ గా వీరు నేర్చుకోలేరని వీళ్ళకి రిలాక్స్ మూడ్ లోనే శిక్షణ ఇవ్వాలని తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య, మానసిక దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, లోకల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బాబా గౌడ్, స్నేహ సొసైటీ కార్యవర్గ సభ్యులు వీరేశం పాల్గొన్నారు. అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానసిక దివ్యాంగులు వారి తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ సాఫీగా జరగాలి

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

: జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నగరంలోని శివాజీనగర్ లో గల 21వ నెంబర్ రేషన్ షాపును కలెక్టర్ బుధవారం సందర్శించి, లబ్దిదారులకు స్వయంగా సన్న బియ్యం పంపిణీ చేశారు. రేషన్ దుకాణానికి కేటాయించబడిన సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ ఉందా అని పరిశీలించారు. బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని గమనించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తన వెంట ఉన్న అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. జిల్లాలో రేషన్ కార్డులు కలిగిన 4,02,154 కుటుంబాలలోని 13,10,012 మంది సభ్యులకు ప్రతీ నెల 8248.076 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంగళవారం నుండి సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, బుధవారం మధ్యాహ్నం నాటికి 3183.095 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ పూర్తయ్యిందని, మొత్తం కోటాలో 38 శాతం పంపిణీ జరిగిందని కలెక్టర్ వివరించారు. కాగా, జాప్యానికి తావు లేకుండా సకాలంలో లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ జరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సహాయ అధికారి రవి రాథోడ్, రేషన్ డీలర్ హిమబిందు, రేషన్ డీలర్ల సంఘం జిల్లా కార్యదర్శి పార్థసారథి, నగర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి విక్కీ యాదవ్ తదితరులు ఉన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన ఆపద్బాంధవుడు!

# తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా!!





**అక్షర విజేత, శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మాన్ బ్యాగరి కిష్టయ్య వాళ్ల తండ్రి అనారోగ్యం కారణం వల్ల మృతి చెందడం జరిగింది ఆ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు మరియు నెలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన బెస్త బాలమణి భర్త బాలేష్ అనారోగ్యంతో బాధపడుతున్నందున ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి అనంతరం ఆర్థిక సాయం నగదు 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, కుమ్మరి శంకర్ అశోక్ సెట్ ,విజయ్, రవీందర్ గౌడ్, బొగ్గుల శ్రీనివాస్ బొగ్గుల కుమార్, బాలేష్ ,గ్రామస్తులు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాతకక్షలతో యువకుడిపై కత్తితో దాడి

### తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

పాతకక్షలను మనసులో పెట్టుకుని ఓ యువకుడిపై ముగ్గురు వ్యక్తులు కత్తితో దాడికి పాల్పడిన ఘటన నిజామాబాద్ నగరంలో తీవ్ర కలకలం రేపింది. నగరంలోని 6వ టౌన్ పరిధిలో బోధన్ రోడ్డులో గల నిజాంసాగర్ కెనాల్ కట్ట ప్రాంతంలో బుధవారం సాయంత్రం షేక్ గౌస్ అనే వ్యక్తిపై ముగ్గురు యువకులు దాడి చేశారు. కూలీ పని చేసే చోట యువకులకు మధ్య విభేదాలు ఉండగా అవి పాతకక్షలకు దారి తీసాయి. ఈ నేపథ్యంలో యువకుడిపై కత్తితో దాడి చేయగా మూడు చోట్ల కత్తిపోట్లు దిగాయి. ఈ ఘటనలో షేక్ గౌస్ కడుపులోని పేగులు బయటకు వచ్చాయి. హుటాహుటిన గౌస్ ను నిజామాబాద్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు 6వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. రంజాన్ పండగ రోజు ఓ యువకుడు కత్తితో నగరంలోని 1వ టౌన్ పరిధిలో వీరంగం చేశారు. ఈ ఘటన మరువకముందే రెండవ రోజే ఇలాంటి ఘటన జరుగడంతో మళ్ళీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# రూ.219 కోట్ల ట్రైకార్ బకాయి రుణాలు వెంటనే విడుదల చేయాలి




## గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్

**అక్షర విజేత మహేశ్వరం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ట్రైకార్ బకాయి రుణాలు 219 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూడావత్ గోపి నాయక్,ల అధ్యక్షతన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ మండల కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ ధర్మానాయక్, ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాణాపురం రఘు, ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కండాల వెంకటేశ్, గిరిజన సమాఖ్య రాష్ట్ర సీనియర్ నాయకులు శంకర్ నాయక్, గిరిజన సంఘాల నాయకులు మేడ సుశీల ,బానోత్ భిక్షునాయక్ ,మూడావత్ లోక్య నాయక్,కె. కృష్ణ నాయక్, సభావట్ రవి నాయక్,పి. శివ నాయక్, వడిత్య సరిలాల్ నాయక్, రమావత్ చత్రునాయక్, జాటోత్ రెడ్యా నాయక్, ఉపేంద్ర ,రాధిక, జె.బీరయ్య, జె. వీరన్న, వనం నాగయ్య, జె. శీను, జె. అర్జున్, వనం అంజి , రాయబండి కరుణాచారి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు సంబంధించిన ట్రైకార్ 2019- 2020 - 2021 లో 30 వేల మంది లబ్ధిదారులకు గత ప్రభుత్వం గుర్తించి 219 కోట్ల రూపాయల నిధులు కేటాయించి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖ వద్ద పెండింగ్ లో ఉన్న ఈ నిధులు నేటికీ విడుదల చేయకుండా ప్రభుత్వం గిరిజనులకు ఇబ్బంది చేస్తున్నారని వెంటనే గిరిజనుల కేటాయించిన 219 కోట్ల రూపాయల బకాయి రుణాలను విడుదల చేసి గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు... ఈ 30 వేల మంది లబ్ధిదారులు ఇతర ఏ రుణాలకు దరఖాస్తు చేసినా ఆన్ లైన్ లో రిజెక్ట్ అవుతున్నాయని ప్రభుత్వం సత్వరమే 219 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసి ఈ 30 వేల మంది లబ్ధిదారులకు మేలు చేకూర్చి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని పేర్కొన్నారు... గత పాలకు ప్రభుత్వం ఈ నిధుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే నేటి అధికార పక్షం అధికారంలోకి రాగానే ట్రైకార్లో బకాయి ఉన్న నిధులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని వెంటనే 219 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని లేకపోతే లబ్ధిదారులతో మరియు రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులను సమీకరించి మాసబ్ ట్యాంక్ లో గల గిరిజన సంక్షేమ భవన్ లో ఏప్రిల్ 7వ తేదీన ముట్టడిస్తామని తెలిపారు.

## కొమురవెల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సైబర్ జాగ్రోక్త దివస్ ప్రోగ్రాం - ఎస్ఐ రాజు గౌడ్





**అక్షర విజేత, కొమురవెల్లి:**

సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం రోజు కొమురవెల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ రాజు గౌడ్ ఆధ్వర్యంలో సైబర్ జాగ్రోక్త దివస్ ప్రోగ్రాం నిర్వహించి ఇందులో బెట్టింగ్ యాప్స్ ఫ్రాడ్స్, ఐపిఎల్ టికెట్స్ ఫ్రాడ్స్, ఇంపర్సోనేషన్ ఫ్రాడ్స్ గూర్చి రాబోయే రోజుల్లో విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగి మీయొక్క తల్లిదండ్రుల పేరును, మీకు విద్య నేర్పించిన ఉపాధ్యాయుల పేరును మీ పాఠశాల పేరును నిలబెట్టాలని సూచించారు. ఏవైనా అనివర్య కారణాలవల్ల మీకు మార్కులు తక్కువగా వచ్చిన ఫెయిల్ అయిన మనోధైర్యంతో ఉండాలని శనికావేశంతో ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. గత కొద్ది రోజుల క్రితం 09 నెలల పాటు స్పేస్ మీద ఉండి వచ్చినటువంటి సునీత విలియమ్స్ ని ఆదర్శంగా తీసుకొని కొత్త కొత్త పథకాలకు వ్యూహాలు నిర్మించాలని సూచించారు. సునీత విలియమ్స్ తిరిగి వచ్చిన శుభ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారము ఎస్ఎస్సి ఎగ్జామ్స్ రాసిన విద్యార్థిని విద్యార్థులకు భోజన సౌకర్యాలు ఏర్పరిచినారు. ఇట్టి కార్యక్రమంలో కొమురవెల్లి మండల ఎంఈఓ రమేష్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థినిలు, కొమురవెల్లి పోలీస్ సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

# కొమురవెల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315వ వర్ధంతి వేడుకలు

## కొమురవెల్లి మండల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి రాజ గౌడ్




**అక్షర విజేత, కొమురవెల్లి (02 ఏప్రిల్ 2025):**

సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని నూతన కమిటీ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్ తో పాటు పలువురు గౌడ సంఘ సభ్యులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాళ్లపల్లి రాజు గౌడ్ మాట్లాడుతూ 16వ శతాబ్దం నాటి బహుబలి విప్లవ యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని సామాజిక హక్కుల కోసం పోరాడిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కే దక్కుతుందని అన్నారు 400 వందల ఏళ్ళు దాటిన ఆయన పేరు తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని తెలంగాణ బహుజన ఆత్మగౌరవాన్ని ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక అని అన్నారు పాపన్న ఆశయాలు కొనసాగిస్తూ గౌడ కులస్తులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు గౌడ్, అధ్యక్షులు బత్తిని యాదగిరి గౌడ్, దొడ్ల విష్ణుమూర్తి గౌడ్, ఉపాధ్యక్షులు ముత్యం పరుశురాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి శివలింగు రమేష్ గౌడ్, ఇంచార్జ్ కోశాధికారి బత్తిని నర్సింలు గౌడ్, మండల యూత్ అధ్యక్షులు కొయ్యడ నరేష్ గౌడ్, దొడ్లే స్వామి గౌడ్ మండల ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వెంకట్ గౌడ్, కోశాధికారి జనగాం శ్రీకాంత్ గౌడ్, బొంగోని నర్సింలు గౌడ్, ముత్యం కరుణాకర్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, ముత్యం వెంకటేష్ గౌడ్ దొమ్మట రమేష్ గౌడ్, బాలర్స్ గౌడ్, ముత్యం శేఖర్ గౌడ్, మంతపురి చంద్రం గౌడ్, బాలరాజ్ గౌడ్, ముత్యం స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## నందిపేట్‌లో బాపు,జై భీమ్,జై సంవిధాన్



**అక్షర విజేత నందిపేట్ :**

ఆర్మూర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నందిపేట్ మండలం లోని సిద్దాపూర్,వన్నెల్ కె గ్రామాల్లో పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీసీబీ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ, అంబేద్కర్ లాంటి మహనీయుల గురించి అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్న ఇతర పార్టీల మాటలను తిప్పి కొడుతూ దేశ రాజ్యాంగం విలువలను కాపాడుతూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో పాదయాత్రలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ జెండాలను ఎగురవేసి బాపు,భీమ్ ల విగ్రహాలకు పూలమాలలు వేసి వారికి నివాళులర్పించి ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు పెంట ఇంద్రుడు,పిప్పర సాయరెడ్డి,గొజ్జి రాజేందర్,దేవిదాస్ గౌడ్ ఇస్సుబ్,సుదర్శన్,బొంకం గంగారెడ్డి,గంగారెడ్డి, దూడ వెంకటేష్,వాసు,మేకల గంగారెడ్డి,లోక హన్మండ్లు,లింగం,కిష్టాగౌడ్,శ్రీను %వఇ% ఎంపీటీసీ,దూడ వెంకటేష్,గొల్ల రాజేశ్వర్,నరేష్,సావేందర్,సాగర్,మన్నె సాగర్,శివ తుమ్మల,లక్ష్మీనారాయణ ,ఒడ్డే గంగాధర్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## లక్కంపల్లిలో సిసి కెమెరాలను ప్రారంభించిన ఆర్మూర్ ఏసీపి



**అక్షర విజేత నందిపేట్ :**

నందిపేట మండలంలోని లక్కంపల్లి గ్రామంలో, గ్రామస్తుల సహాయంతో ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలను బుధవారం ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్ కానిస్టేబుల్ కి సమానమని గుర్తించి,సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ప్రతి ఒక్క పౌరుడి ప్రథమ బాధ్యతగా గుర్తించుకొని ప్రతి గ్రామంలో ప్రతి ముఖ్యమైన కూడలిలలో పట్టణాలలో మన ఇండ్లలో అందరు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలనీ చెప్పడం జరిగింది ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కూడా ఏసిపి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వి డి సి సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## సత్యం,అహింస మార్గంలో దేశంలో సమ సమా సమాజాన్ని నిర్మిస్తాం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ ఆలోచన విధానాలని ఆచరించి సమ సమాజ నిర్మాణ కోసం పాటుపడాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరద బట్టు వేణు రాజ్ కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పిలుపుమేరకు బుధవారం బాల్కొండ నియోజకవర్గం లోని బస్సాపూర్, నాగపూర్ గ్రామాలలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బస్సాపూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాపు మహేశ్వర్, నాగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్, అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వేణు రాజ్ పాల్గొన్నారు. ముందుగా బస్సాపూర్ లో పాదయాత్ర నిర్వహించి గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, కొమరం భీమ్ విగ్రహానికి నివాళులర్పించి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడ అనంతరం నాగపూర్ గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వరద బట్టు వేణు రాజ్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రిని పార్లమెంట్ సాక్షిగా అవమానించారని,మహాత్మా గాంధీ ఆలోచన

### బస్సాపూర్,నాగపూర్ గ్రామంలో ప్రతిజ్ఞ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



పూజించడంలోనే బిజెపి నాయకులు ఎంతటి హింసవాదులో అర్థమవుతుందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్



రాజకీయ అబ్బం గడుపుకుంటుందని, బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ గారు రాసిన ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగం స్ఫూర్తితో మహాత్ముడు బోధించిన సత్యం అహింస మార్గంలో నడిచి తిరిగి అధికారంలోకి వచ్చి భారతదేశంలో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తామని సమ సమాజాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు బస్సాపూర్ నాగపూర్ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఎస్సీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీను, అరవింద్, తో పాటు యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు . మహేష్, కృష్ణ, రాజు, నవీన్, సాగర్, సాయందర్, రంజిత్,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు నిర్వహించిన గౌడ సంఘం



**అక్షర విజేత,ఏర్గట్ల :**

సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రం ఏర్గట్ల లో స్థానిక గౌడ సంఘ సభ్యులు సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ సభ్యులు మాట్లాడుతూ.. బహుజన రాజ్య స్థాపనకై పోరాటం చేసిన యోధుడు సర్వయి పాపన్న గౌడ్ అని అన్నారు. బహుజనులు అయన అడుగు జాడల్లో నడవలని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో సంఘ అధ్యక్షుడు పచ్చిమట్ల హరీష్ గౌడ్, సభ్యులు రంగు వెంకట్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కోలా రాజేష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, దయానంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి మానాలలో సన్నబియ్యం పంపిణీని పథకం ప్రారంభం





**అక్షర విజేత, రుద్రంగి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రుద్రంగి మండలంలోని దేగావత్ తండా, బడి తండా గ్రామాల పరిధిలోని రేషన్ దుకాణాలలో బుధవారం రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్టమొదటి సారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది రోజున ప్రారంభించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా వివిధ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూము జలపతి, నాయకులు గంగా నర్సయ్య, మోహన్, వంశీ, గురుదాస్, గంగాధర్, అమర్సింగ్, రవీందర్, బంకట్ లాల్, రాజు, తిరుపతి, మాజీ సర్పంచ్, దెగవత్ తిరుపతి, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పోరు గర్జనలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్ లో నిర్వహించిన బీసీల పోరు గర్జనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పోన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది పగడ్బందీగా వ్యవహరించాలి



### డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ సమస్యలు పరిష్కరించాలి జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.


**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది పగడ్బందీగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించిన సమాచారంతో పాటు, పెండింగ్ కేసులు వాటి పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. అధికారులు నేరాల నియంత్రణ కోసం పకడ్బందీగా వ్యవహారించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక రూపొందించుకోవాలని, పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు ఛేదించాలని సూచించారు. పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసుల దర్యాప్తుల్లో మరింత నాణ్యత ప్రమాణాలను పాటించాలని, పెండింగ్ ఉన్న కేసులలో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తిచేసి నింధితులను అరెస్టు చేసి త్వరగా చార్జిషీట్ దఖాలు చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ చర్యల్లో అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులు పగడ్బందీగా వ్యవహరించాలని, నేరాల చెదనలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ డయల్ 100 కాల్స్ పట్ల తక్షణమే స్పందిస్తూ త్వరితగతిన సంఘటన స్థలాలకు చేరుకొని సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ ల పరిధిలో గంజాయి, పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా, ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాలు, అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలని, ఇతర చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశిం చారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, సదన్ కుమార్, మధుకర్, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలి

**హౌసింగ్ ఎండీ గౌతమ్...**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై వీసీ ద్వారా సమీక్ష...**
**హాజరైన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్...**





**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన నిర్మించాలని హౌసింగ్ ఎండి గౌతమ్ ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆయా మండలాలు, మున్సిపాలిటీలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఆయా జిల్లాల అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో హౌసింగ్ ఎండీ గౌతమ్ బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సమీకృత కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎండీ గౌతం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసిందని తెలిపారు. అర్హులైన వారందరూ పథకాన్ని నిర్ణీత గడువులోగా సద్వినియోగం చేసుకొని ఇండ్లు నిర్మించుకునేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో ఇంతవరకు ఎన్ని దరఖాస్తులను అప్రూవ్ చేశారు? ఎన్ని ఇండ్లు గ్రౌండ్ చేశారు? ఎన్ని ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యాయి అని ఆరా తీశారు. బేస్ మెంట్ వరకు నిర్మాణంలో ముందంజలో ఉన్న ఖమ్మం, సూర్యాపేట ఇతర జిల్లాల అదనపు కలెక్టర్లు, ఎంపీడీవో లతో సమీక్షించారు. వేగంగా బేస్మెంట్ వరకు ఇండ్ల నిర్మాణాలు ఎలా పూర్తి చేశారు? దానికి అమలు చేసిన ప్రణాళిక ఏంటో అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ వరకు పూర్తయిన ఇండ్లకు త్వరలోనే మొదటి దశ డబ్బులు చెల్లిస్తామని వెల్లడించారు. పూర్తిగా ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల బాధ్యులకు సంబంధిత మహిళా సంఘాల నుంచి రుణాలు ఇప్పించాలని సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏ ఇబ్బందులు ఎదురవుతున్నాయో ఆరా తీశారు. త్వరలోనే నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణాలను చేపట్టనున్నామని వెల్లడించారు. అర్హులైన వారందరూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రణాళిక ప్రకారం ఇండ్లను నిర్మించుకునేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ఫోటోలను, అప్లికేషన్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని హౌసింగ్ ఎండీ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 12 మండలాల్లోని 12 గ్రామాలు, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 8 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టారు. పైలెట్ ప్రాజెక్ట్ కింద జిల్లా వ్యాప్తంగా ఒక వెయ్యి 23 ఇండ్లు నిర్మాణానికి ఆమోదించగా, నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ శంకర్, డిఈ ఖాజా ముజఫరుద్దీన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 19న గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట..



**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి నాగరాజు...**

**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండల కేంద్రంలో ఈనెల 19 నుండి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె బాట పట్టనున్నారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసును బుధవారం ఎంపీడీవో కు అందించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి నాగరాజు మాట్లాడుతూ గతంలో గ్రామ పంచాయతీలు సమ్మెబాట పట్టిన సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామపంచాయతీ కార్మికుల వద్దకు వచ్చి మేము అధికారంలోకి రాగానే మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం జరిగిందని, కానీ ఇప్పటివరకు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తీరాలంటే మళ్ళీ కార్మికులు సమ్మెబాట పట్టవలసిందేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మామిడి నరేష్, మల్యాల నరసయ్య, మండల శాఖ అధ్యక్షులు, సభ్యులు మెడికాల నరసయ్య, లచ్చయ్య, కన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఆర్ చోరువుతో ఎంపీడీవో ఆఫీస్ లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు

**బాలికల హాస్టల్లో మోడల్ స్కూల్,**
**కస్తూర్బా హాస్టల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు**



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో కేఎల్ఆర్ ప్రత్యేక చొరవతో 8 లక్షల రూపాయల వ్యయంతో మహేశ్వరం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో బాలికల హాస్టల్, కస్తూరిబాయ్ స్కూల్లో మోడల్ స్కూల్లో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్, శివగంగ టెంపుల్ చైర్మన్ అల్లే కుమార్, కాకి ఈశ్వర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జావేద్, రాజు నాయక్, సేవ్య నాయక్, అంద్య నాయక్, ఒగ్గు శంకర్, పోతర్ల తిరుపతయ్య, స్వర్ణ గంటి సుభాష్, పి దేవేందర్, శ్రీను, స్వర్ణ గంటి ఆకాష్, ఒగ్గు శ్రీకాంత్, దుంపల ప్రకాష్, జి రాకేష్, అశోక్, సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ అమృత తదితరులు పాల్గొన్నారు,

# చోరీకి గురైన 22 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన డి.ఎస్.పి ప్రసన్నకుమార్





**అక్షరవిజేత,పాపన్నపేట**

పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీకి గురైన మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సిఈఐఆర్) వెబ్ పోర్టల్ ద్వారా 22 సెల్ ఫోన్లను విజయవంతంగా గుర్తించి స్వాధీనం చేసుకొని భాదితులకు అందించినట్లు మెదక్ డిఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. బుధవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు.మెదక్ జిల్లాలో 3400 సెల్ ఫోన్ లు చోరీకి గురై పోయినట్లు పిర్యాదులు అందగా, 1846 ఫోన్ లు రికవరీ చేసి బాధితులకు అందజేశామన్నారు. పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 304 సెల్ ఫోన్లు పోయినట్లు ఫిర్యాదులు అందగా వీటిలో ఇప్పటివరకు 228 ఫోన్ లను లను రికవరీ చేసి జిల్లా స్థాయిలోనే పాపన్నపేట ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో నేర నియంత్రణలో సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పిందన్నారు. గత కొన్ని రోజులుగా పాపన్నపేట ప్రాంతంలో సెల్ ఫోన్లు చోరీకి గురైన లేదా పోగొట్టుకున్న బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు, మా బృందం సీఈఐఆర్ పోర్టల్ను ఉపయోగించి ఈ ఫోన్ల ఐఎమ్ఈఐ నంబర్లను బ్లాక్ చేసిందన్నారు. ఈ ప్రక్రియలో 22 ఫోన్లు వివిధ ప్రాంతాల్లో ఉపయోగంలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. సీఈఐఆర్ సమాచారం ఆధారంగా పోలీసు బృందం క్షేత్రస్థాయిలో చురుకైన చర్యలు తీసుకొని ఈ ఫోన్లను తిరిగి స్వాధీనం చేసుకొని భాదితులకు అందజేశామన్నారు. ఈ విజయం మెదక్ జిల్లా పోలీసుల సమర్థతను ప్రదర్శిస్తుందని ప్రశంసించారు.ప్రజలు తమ ఫోన్ల ఐఎమ్ఈఐ నంబర్లను సురక్షితంగా భద్రపరచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసాధారణ కృషి చేసిన పాపన్నపేట పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కానిస్టేబుల్ దుర్గాప్రసాద్ లను డిఎస్పీ ప్రసన్నకుమార్ ప్రత్యేకంగా అభినందిచారు. వారి నిరంతర ప్రయత్నాలు, అంకితభావం ఈ విజయానికి కీలకం అయ్యాయని, వీరితో పాటు, ఈ ఆపరేషన్లో పాల్గొన్న మిగతా సిబ్బంది కృషిని కూడా అభినందించారు. మీడియా సహకారంతో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని డిఎస్పీ ప్రసన్న కుమార్ వివరించారు.

## సర్దార్ సర్వాయి పాపన్నకు జిల్లా కలెక్టర్ ఘన నివాళి..

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాపన్న వర్ధంతి...**

**అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఘనంగా నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరై పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వినోద్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఎల్డీఎం మల్లికార్జున్ రావు, బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మంచి పుస్తకం..ఒక ప్రాణ స్నేహితుడితో సమానం

**పుస్తకాలు.. బాలల నేస్తాలు...**
**ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ**





**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

మంచి పుస్తకం ఒక ప్రాణ స్నేహితుడితో సమానమని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం వేములవాడ న్యూ అర్బన్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ విద్యార్థులకు పుస్తక పఠన ఆవశ్యకతపై అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వజ్రాల కన్నా పుస్తకాల విలువే ఎక్కువ అని బాపూజీ అనే వారని, మాతృభాషను రక్షించుకోవడానికి పిల్లలకు పుస్తకాలను దగ్గర చేయడం ఓ మంచి మార్గం అని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇవ్వగలిగిన అమూల్యమైన ఆస్తి మంచి పుస్తకాలేనని, చదువు మెదడుకు పదును పెడుతుందని, పుస్తక పఠనానికి కొంత సమయం కేటాయించడం వలన మానసిక ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. కథల పుస్తకాలు పిల్లల్లో ఏకాగ్రత, సృజనాత్మకతను పెంపొందిస్తాయని, చూడడం కన్నా చదవడం వల్ల మంచి రసానుభూతిని పొందుతారని అన్నారు. పెద్దలు నిత్యం కొంత సమయం పుస్తక పఠనానికి కేటాయిస్తూ పిల్లలకు అలవాటుగా మార్చాల్సిన అవసరం ఎంతో ఉందని, మహానుభావుల విజయ గాథలు, ఆత్మకథలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని సంపాదించి ఎందరో ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని, పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పిల్లలతో పాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. చిన్నారుల ఇష్టానికి తగినట్లుగా పుస్తకాలు ఎంపిక చేసి చదివేలా ప్రోత్సహించాలని, సాహిత్య అకాడమీలు, సాక్షర భారత్, సర్వ శిక్ష అభియాన్ వంటివి కూడా పిల్లలకు, విద్యార్థులకు అవసరమైన అనేక పుస్తకాలు ప్రచురిస్తున్నాయని, పుస్తక రూపం మారవచ్చు కానీ పుస్తకానికి ఆదరణ మాత్రం తగ్గలేదని అన్నారు. తరతరాలుగా జ్ఞానాన్ని వారసత్వంగా అందిస్తున్నది పుస్తకమేనని, పుస్తకం ప్రపంచాన్ని పరిచయం చేస్తుందని, ప్రస్తుతం చిన్నారులు పుస్తకాలను పట్టుకొని చదవడం మరిచి సామాజిక మాధ్యమాలకు అంకితం అవుతున్నారని, ఇంటర్నెట్ లో చదివే పిల్లల్లో సహజ ఎదుగుదల మందగిస్తుందని తెలిపారు. పుస్తక పఠనాన్ని తల్లిదండ్రులు, పెద్దలు బాధ్యతగా స్వీకరించి పిల్లలతో చిన్నప్పటినుండే చదివించాలని, పుస్తకాలపై పిల్లలకు అభిరుచిని పెంచి వారి మానసిక వికాసానికి తోడ్పడుదామని" పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, అంగన్వాడి ఉపాధ్యాయినులు పులి శారద, లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

